@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

హైదరాబాద్
శనివారం
12-10-2024
వెల రూ.4.00
సంపుటి: 01 సంచిక: 10
పేజీలు: 04

Published From: Hyderabad
Editor: Mankali Tharun

## డీఎస్పీగా మహ్మద్ సిరాజ్



2

## కేసీఆర్ గడీలు కడితే.. మేం బడులు

# కడుతున్నాం




కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో విద్యా వ్యవస్థలో కొత్త అధ్యాయం

- ఒకే గొడుగు కిందకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పిల్లలు
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అదే బాటలో ఉండడం ఆశ్చర్యంగా ఉంది
- టీచర్లతో చెలగాటమాడితే.. పోలింగ్ బూతుల్లో.. వాళ్లు చెయ్యాల్సిన పని చేస్తరు
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపనలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్11-(నేటి ఫోకస్‌న్యూస్):

బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మైనారిటీ పేద వర్గాల పిల్లలను విభజించినట్టు వేర్వేరు చోట్ల విద్యా బోధన వల్ల సామాజిక అంతరాలు, ఆత్మన్యూనత భావంతో ఉండిపోకుండా, ఆత్మవిశ్వాసంతో అన్ని వర్గాలతో సమానంగా పాఠశాలల్లో విద్యను అభ్యసించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కొందుర్గ్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (శుక్రవారం) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్రంలోని విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తాయని ఆశిస్తున్నాను. తెలంగాణలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే కాకుండా పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తామని హామీ ఇచ్చాం. గత ప్రభుత్వం పేద పిల్లలకు చదువును దూరం చేసింది. రాష్ట్రంలో 5000 ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి. పేదలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని నా ప్రభుత్వం నిర్ణయించింది. మిగతా 2లో..





## శుభాకాంక్షలు

విజయదశమి పర్వదినం పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

- మాంకలి తరుణ్
(నేటి ఫోకస్‌న్యూస్, ఫోకస్ టీవీ ఎడిటర్ అండ్ ఛైర్మన్)

పండుగ సందర్భంగా శనివారం 'నేటి ఫోకస్‌న్యూస్' కార్యాలయానికి సెలవు. ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 14వ తేదీ సోమవారం.





## తెలంగాణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

- సీఎం రేవంత్ రెడ్డి

2

# ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ మీట్ అవ్వాలి



- ప్రపంచ స్థాయి మానవ వనరుల తయారీ లక్ష్యంగా చర్యలు
- అత్యాధునిక వసతులతో 25ఎకరాల్లో స్కూల్ నిర్మాణం
- కుల,మత వర్గాంతరాలు లేని విద్యాలయం
- క్రీడలను ప్రోత్సహించేలా సదుపాయాల కల్పన
- వచ్చే విద్యా సంవత్సరం నాటికి నిర్మాణాలు పూర్తి
- మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

(నేటి ఫోకస్‌న్యూస్), ఖమ్మం-అక్టోబర్ 11:

విద్యార్థులను ప్రపంచ స్థాయి మానవ వనరులుగా తయారు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ మిగతా 2లో..

## తెలంగాణకు

# గుండు సున్నా

- కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధుల కింద రూ.15వేలకోట్లు ఇచ్చారు
- గోదావరి పుష్కరాలకు ఏపీకి రూ.100కోట్లు
- తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 11:

తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. గోదావరి పుష్కరాలకు తెలంగాణకు కేంద్రం మొండి చెయ్యి చూపడంపై ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. గోదావరి పుష్కరాల కోసం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కి రూ.100 కోట్ల నిధులు ఇచ్చింది.. కానీ తెలంగాణకు గుండు సున్న ఇచ్చింది. మన రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. ఒక్క రూపాయి కూడా కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదని మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు మంజూరు కాగా.. తెలంగాణకు మాత్రం దక్కింది గుండు సున్నా అన్నారు. లోక్‌సభలో మిగతా 2లో..



## బతుకమ్మ పాట వింటేనే రేవంత్‌కు వణుకు

- మహిళలకు రేవంత్ క్షమాపణ చెప్పాలి
- బతుకమ్మ పాటను ఆపలేరు
- సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

2

## కాంగ్రెస్‌లో త్వరలో

# భారీ చేరికలు

- బీఆర్ఎస్ సోషల్ మీడియాను దిగజారి వాడుతున్నారు
- సురేఖ, సీతక్క బలమైన నాయకులు కాబట్టే సోషల్ మీడియాలో టార్గెట్ చేస్తున్నారు
- మూసీ బాధితుల్లో 50శాతం ప్రక్షాళనకు ఒప్పుకున్నారు
- ప్రభుత్వం దృష్టి అంతా మూసి ప్రక్షాళన పైనే.. రెండో అంశం మూసీ సుందరీకరణ
- పీసీసీ అధ్యక్షులు బి.మహేశ్ కుమార్ గౌడ్

2



# కేసీఆర్ గడీలు కడితే.. మేం బడులు కడుతున్నం

(మొదటి పేజీ తరువాయి..)



ప్రభుత్వం మొత్తం విద్యావ్యవస్థను సంస్కరిస్తోంది. ప్రభుత్వంపై నమ్మకం కలిగించేందుకు ఉపాధ్యాయు ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పూర్తి చేశామ న్నారు. కేసీఆర్ 22లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు చేసి 7లక్షల కోట్లు అప్పు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు గత ప్రభుత్వం కనీసం రూ.10వేల కోట్లు ఖర్చు చేయలేదు. కేసీఆర్ ప్రభుత్వం పేదలకు చదువును దూరం చేసే కుట్రతో 5000 ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. పేదలకు విద్యా సౌకర్యాలను చేరువ చేసేందుకు నా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోంది.1972లో పీవీ నర్సింహారావు రెసిడెన్షియల్ పాఠశాలల విధానాన్ని ప్రవేశపెట్టగా.. బుర్రా వెంకటేశం వంటివారు పీవీ దూరదృష్టితో ఐఏఎస్ స్థాయికి ఎదిగారు.

గత ప్రభుత్వం పేదలకు విద్యనందించేందుకు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పేదలకు విద్యనందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే నాకు గౌరవం ఉంది. ఆయన ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా నాకు అభ్యంతరం లేదు. కోట్లాది రూపాయలతో 25ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు అభ్యంతరం ఎందుకు? దొరలు (ఫ్యూడల్) పేదలకు విద్య వైద్య సంరక్షణను దూరం చేశారు. ఈ నాయకులు బలహీన వర్గాల హక్కుల నుండి విద్యావకాశాలను స్వాధీనం చేసుకున్న 'దొర'లతో చేతులు కలిపారు బడుగు బలహీన వర్గాలకు మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించారు. కేసీఆర్ చెప్పినట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీలు గొర్రెలు, మేకలు మేపుకుని బతకాలా? అధికారంలోకి వచ్చిన 90లోపు 30వేల నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా రిక్రూట్ అయిన 11,000 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించారు. కులం, మతాల మధ్య విభేదాలను తొలగించడమే మా విధానం. తమ కుటుంబ సభ్యులే రాష్ట్రాన్ని రాజ్యాలుగా పాలించాలన్నది కేసీఆర్ విధానమన్నారు. పేద పిల్లలు మాత్రమే గొర్రెల కాపరులుగా ఎందుకు పనిచేసి రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం పాలించాలి. బడుగు బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించిన ఏకైక పార్టీ కాంగ్రెస్. కాంగ్రెస్ పేదల పార్టీ. లోక్‌సభ ఎన్నికల్లో తమ పేలవ ప్రదర్శన గురించి బీఆర్ఎస్ నేతలు ఇంకా నేర్చుకోలేదు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా అదే వరుసలో ఉండటం ఆశ్చర్యంగా ఉంది. కేసీఆర్ హయాంలో 1023 రెసిడెన్షియల్ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేదన్నారు. 33 జిల్లాల్లోని ప్రభుత్వ భూముల్లో కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ భవనాలను ఏర్పాటు చేశారు. పార్టీ కార్యాలయాల నిర్మాణానికి, భూములు కొనుక్కోవడానికి కేసీఆర్‌కు డబ్బు ఉంది కానీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసే ఆలోచన లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల విభజన విద్యార్థుల మనసులను విషతుల్యం చేస్తుంది. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల పేద విద్యార్థులను కలిసి చదువుకునేందుకు ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడమే ఇందుకు కారణం.

# ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ మీట్ అవ్వాలి





(మొదటి పేజీ తరువాయి..)

ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురంలో సుమారు 25 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, లక్ష్మీపురం గ్రామం నుంచి తెలుగు ప్రజలందరికీ విజయదశమి/దసరాపండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి నుంచి ప్రారంభించే మంచి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, నేడు ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల జీవితాలను సమూలంగా మార్చగలిగే విద్యా వ్యవస్థకు అధికంగా నిధులు కేటాయించాలని, ప్రపంచంతో పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన సిలబస్, మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ప్రపంచానికి మానవ వనరులను అందించాలనే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రారంభించామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల్లో అన్ని వర్గాల వారికి అడ్మిషన్స్ ఇస్తామని, అందరికీ కామన్ క్రీడా ప్రాంగణాలు, ల్యాబ్, డైనింగ్ హాల్స్, వినోదం కోసం పనికి వచ్చే ఓపెన్ థియేటర్, క్రీడల కోసం క్రికెట్, ఫుట్ బాల్ స్టేడియం వంటి సౌకర్యాలు ఉంటాయని అన్నారు. భవిష్యత్తులో ఇది కోల్పోయామనే భావం చిన్న పిల్లల మనసులో పోకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యం, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డిఇఓ సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో త్వరలో మరిన్ని చేరికలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)– అక్టోబర్ 11:ౕ

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న క్రమంలో హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ వెనక్కి తీసుకున్నారని పీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఇష్యూ ఆ రోజే క్లోజ్ అయిందన్నారు. రేవంత్ కేబినెట్ నుంచి కొండా సురేఖను తప్పిస్తారంటూ జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు.ఈ అంశంపై పార్టీ అధిష్టానం సైతం ఎటువంటి వివరణ తమను కోరలేదని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కావాలని చేసినవి కావని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ వైఖరి వల్లే కొండా సురేఖ అలాంటి వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందన్నారు.అయినా ఆమె అలా మాట్లాడాల్సింది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఇదే అంశంలో హీరో నాగార్జున కోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. ఈ కేసులో కోర్టు ఏం చెబుతుందో చూద్దామన్నారు. అలాగే ఫిరోజ్ ఖాన్‌పై ఎంఐఎం దాడి ఘటనపై సైతం పీసీసీ చీఫ్ స్పందించారు. ఎంఐఎంతో స్నేహం వేరు, శాంతిభద్రతలు వేరని ఆయన పేర్కొన్నారు.ఫిరోజ్ ఖాన్‌పై దాడి విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు. అయితే దాడుల విషయంలో తమ ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. అయితే ఇతర పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కొంత ఇబ్బందికర వాతావరణం ఎదురవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో చేరికలకు ప్రస్తుతానికి బ్రేక్ వేశామన్నారు.ఇక దసరా పండగ వేళ.. రెండో విడత కార్పోరేషన్ పదవులు కేటాయించాలని ముందుగా అనుకున్నామన్నారు. కానీ కుదరలేదని చెప్పారు. అయితే దీపావళి లోపు మాత్రం రెండో విడత కార్పొరేషన్ పదవులు కేటాయిస్తామని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే తాను జిల్లాల పర్యటనకు వెళ్తానని ఆయన ప్రకటించారు.అయితే భావితరాల భవిష్యత్ కోసమే హైడ్రా ఏర్పాటు చేశామన్నారు. మూసీ అభివృద్ధికి రూ. లక్షా యాభై వేల కోట్ల కేటాయించినట్లు వస్తున్న వార్తల్లో ఎక్కడా నిజం లేదన్నారు. అలా అని తాము ఎక్కడ ప్రకటించ లేదన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వందేళ్ల దోపిడీ జరిగిందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన

- 657కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన
- క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పన
- విద్యతో పాటు నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత
- ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు శంకుస్థాపన
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





ఖమ్మం, (నేటి ఫోకస్‌న్యూస్)– అక్టోబర్ 11:

జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని, పాలేరు నియోజకవర్గంలో ముందుగా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు.విద్యా, వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. విద్య పట్ల గడిచిన 10 నెలల కాలంలో పేదలకు మంచి చేయాలని ఉద్దేశంతో చేసిన పనిని గమనించాలని అన్నారు. 657 కోట్లు ఖర్చు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేశామని అన్నారు. గడిచిన 10 ఏళ్ళలో పెండింగ్ లో ఉన్న 22 వేల టీచర్ల పదోన్నతులు, 34 వేల టీచర్ల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని, మెగా డీఎస్సీ ద్వారా 11 వేల 6 పోస్టులు రికార్డు సమయంలో భర్తీ చేశామని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి మాట్లాడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల వంటి సౌకర్యం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది చాలా ప్రత్యేకమైందని ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన సౌకర్యాలతో ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మ్రేనాల్ శ్రేష్ఠ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం రూరల్ మండలం తహశీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్పీగా మహ్మద్ సిరాజ్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)– అక్టోబర్ 11:

క్రికెటర్ మహ్మద్ సిరాజ్ అధికారికంగా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా తెలంగాణకు నివేదించిన తర్వాత శుక్రవారం స్వీకరించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గతంలోనే సిరాజ్ ప్రతిష్టాత్మకమైన గ్రూప్–1 ప్రభుత్వ పదవిని అందుకోనున్నట్లు ప్రకటించారు. మహ్మద్ సిరాజ్ సర్వీస్‌లో చేరినప్పుడు ఈ హామీ నెరవేరింది. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని క్రీడలు క్రీడాకారులకు మద్దతు ఇవ్వడానికి తన ప్రభుత్వ నిబద్ధతను నొక్కిచెప్పారు. భవిష్యత్ తారలను ప్రోత్సహించే ప్రణాళికలతో ఈ గౌరవం పట్ల మహ్మద్ సిరాజ్ సిఎంకు తన ప్రగాఢ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఎం. అనిల్ కుమార్ యాదవ్, మహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీ ఈ సంజ్ఞకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా క్రీడాకారులను అభివృద్ధి చేసేందుకు స్పోర్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలన్న సంకల్పాన్ని ప్రస్తావిస్తూ క్రీడలను ప్రోత్సహించడంలో సీఎం అంకితభావాన్ని వారు ఎత్తిచూపారు. సిఎం మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సౌకర్యాలను ఏకీకృతం చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను వారు గమనించారు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపనకు సంబంధించిన పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# బతుకమ్మ పాట వింటేనే రేవంత్‌కు వణుకు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)– అక్టోబర్ 11:

దాడులు, నిషేధాలు, కేసులతో బతుకమ్మ పాటను ఆపలేరని బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. బతుకమ్మ పాట వింటేనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వణుకు పుడుతుందని చెప్పారు. అట్లతద్దె సంస్కృతి ఉన్నవారితో అంటకాగిన రేవంత్... బతుకమ్మకు ప్రాధాన్యతను ఇవ్వడం లేదని విమర్శించారు. బతుకమ్మ పండుగను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. బతుకమ్మ పండుగ కల తప్పిందని ప్రజలు అనడం రేవంత్ పాలనకు నిదర్శనమని చెప్పారు. పండుగ ఏర్పాట్లలో విఫలమైనందున... ఇప్పటికైనా రాష్ట్ర మహిళలకు రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం యూట్యూబ్ ఛానల్స్ ను, సోషల్ మీడియాను ఆపగలదేమో కానీ ఉద్యమాలను ఆపలేదని జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రజల మధ్యకు ఎప్పుడు రావాలో తమ అధినేత కేసీఆర్ కు తెలుసని చెప్పారు. సూర్యాపేటలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి జగదీశ్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం శాలువా, పట్టువస్త్రాలతో సత్కరించారు. అమ్మవారి దర్శనానంతరం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలంతా పాడిపంటలతో, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు.

# ప్రజల జీవితాల్లో దసరాకు ప్రత్యేక స్థానం

- రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–అక్టోబర్ 11:

మనిషి తనలోని చెడు మీద నిత్యపోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందని కేసీఆర్ తెలిపారు. దసరా నాడు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి, శమీ వృక్షానికి పూజ చేసి, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం, గొప్ప భారతీయ సాంస్కృతిక ఆచారమని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానమున్నదని అన్నారు. అలాయ్ బలాయి తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ సందర్భంగా ప్రజల నడుమ సామాజిక సామరస్యం పరిడవిల్లుతుందని కేసీఆర్ అన్నారు. ప్రజలు తాము నిర్వర్తించే వృత్తులకు సంబంధించిన ఉత్పత్తి పరికరాలను, వినియోగించే వాహనాలను ఆయుధ పూజ చేసి గౌరవించుకునే గొప్ప సంప్రదాయం దసరా ప్రత్యేకతగా కేసీఆర్ పేర్కొన్నారు. పాలపిట్టను రాష్ట్ర పక్షిగా, జమ్మి చెట్టును రాష్ట్ర వృక్షంగా గుర్తించడంతో పాటు దసరా పండుగ విశిష్టతను చాటే దిశగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో పలు కార్యక్రమాలు చేపట్టిందని కేసీఆర్ గుర్తుచేశారు. తాము ఎంచుకున్న సమున్నత లక్ష్యాలను చేరుకుని విజయం సాధించేలా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని దసరా సందర్భంగా కేసీఆర్ ప్రార్థించారు.

# తెలంగాణకు గుండు సున్నా

(మొదటి పేజీ తరువాయి..)

బీఆర్ఎస్ బలమైన స్థానంలో ఉండి ఉంటే.. ఈ అన్యాయాన్ని మేము ఎప్పటికీ సహించేవాళ్లం కాదన్నారు.ఎప్పటికైనా ఇంటిపార్టీ బీఆర్ఎస్సే తెలంగాణకు రక్షణ కవచం అన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై ఇప్పటికైనా ఆ పార్టీలు స్పందించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)– అక్టోబర్ 11:

దసరా 2024 పండుగ సందర్భంగా తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం దక్కిందని ముఖ్యమంత్రి అన్నారు.దసరా పండుగను విజయానికి ప్రతీకగా విజయదశమిగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని, దసరా పండుగను కుటుంబ సభ్యులందరూ తరలిరావడం తెలంగాణ వర్గాల ఐక్యతకు నిదర్శనమని సీఎం అన్నారు. దసరా పండుగ రోజున 'అలై బలాయి'లో 'శమీపూజ' చేసి 'జమ్మి' ఆకులను బంగారంగా మార్చుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణలో ప్రతి ఒక్కరు విజయం సాధించాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని దుర్గామాతను ప్రార్థించారు.